మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**కౌడిపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్తః** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో ఓ రైతు మృతి చెందిన సంఘటన కౌడిపల్లిలో బుధవారం జరిగింది. ఎస్సై శివప్రసాద్‌రెడ్డి కుటుంబీకుల కథనం ప్రకారం కౌడిపల్లి గ్రామానికి చెందిన ఓబలాళి రామకృష్ణ గౌడ్(52) బుధవారం మిషన్ భగీరథ నీళ్లను డ్రమ్ములో నింపి ఇంట్లో గల డ్రమ్ములోకి సింగిల్ ఫేస్ మోటార్ సహాయంతో నింపడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు కుటుంబీకులు తెలిపారు. వెంటనే రామకృష్ణను చికిత్స నిమిత్తం నర్సాపూర్‌లో ఓ ఆసుపత్రిలో చేర్చగా డాక్టర్ పరిశీలించగా మారమధ్యలో చనిపోయినట్లు ధ్రువీకరించారని కుటుంబీకులు తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు కూతుళ్లు, ఓ కుమారుడు ఉన్నారు. అందరికీ పెళ్లిల్లు అయ్యాయి. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివప్రసాద్‌రెడ్డి తెలిపారు.

## ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



కాసులబాద్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**మిరుదొడ్డి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కాసులాబాద్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే రఘునందన్‌రావు బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల్లో విద్యార్థులను పలకరించి ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పన నాణ్య మైన విద్య, మధ్యాహ్న భోజనం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. మండల విద్యాధికారి ప్రభుదాస్, సర్పంచ్ తుమ్మల బాలరాజు, ఎంఆర్‌పి వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి

## సిఎం కేసిఆర్ అన్ని కులాలకు సమానంగా అభివృద్ధి : ఎంపి

**సదాశివపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** సదాశివపేట మండలంలోని మెలగిరిపేట గ్రామ పెద్ద చెరువులో 1లక్ష 20వేల చేపపిల్లలు, 60వేల రొయ్యలు బుధవారం పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ అన్ని కులాలకు సమానంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. చేపపిల్లల విడుదల చేపలు పట్టేవారికి ఎంతో మేలన్నారు. తరువాత తంగెడపల్లి గ్రామ సర్పంచ్ బతుకమ్మలు ఆడటానికి నిర్మించాలని కోరగా సత్వరమే శాంక్షన్ కాపీని హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్‌కు అందజేస్తానన్నారు. కోటిలింగేశ్వర ఆశ్రమ పీఠాధిపతి గంగాధర స్వామి వారు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తొంట యాదమ్మ కిష్టయ్య, సొసైటి చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, పార్టీ మండల, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దగొల్ల ఆంజనేయులు, చీలమల్లన్న, అరిఫొద్దిన్, వీరేశం, ఎంపిటిసిలు సుధాకర్, సంతోష్‌గౌడ్, అహ్మద్, సర్పంచులు లక్ష్మారెడ్డి, హన్మంత్‌రెడ్డి, సిద్దన్న, రజియాబేగం, సాలావుద్దిన్, స్వామి, సంగమేశ్వర్, శేఖర్, నిజామ్, సుభాష్‌రెడ్డి, రమేష్, చోటుమియా, సురేష్, చాపల పెంపకం దారుల సంఘం సభ్యులు, నరేష్‌గౌడ్, నాగేష్, రాములు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నవీన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల ఊబిలో తెలంగాణ

**ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్**




సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ లక్ష్మణ్ దృశ్యం

**పటాన్‌చెరువు, అక్టోబరు 12, ప్రభాతవార్త:** మిగులు రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత టిఆర్ఎస్ నేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందని ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ఆందోళన వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు నియోజకవర్గంలోని ముత్తంగిలో ఓబిసి మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ జడ్పీటిసి సభ్యులు గడీల శ్రీకాంత్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఓబిసి జిల్లా స్థాయి సదస్సుకు డాక్టర్ లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రానికి కాపలా కుక్కలా ఉంటానన్న కేసిఆర్ గుంటనక్కలా మారాడని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కేసిఆర్ పాలనకు ముగింపు పలికే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ప్రపంచ దేశాలు ప్రధాన నరేంద్ర మోది పని తీరును పొగడుతుంటే కేసిఆర్ బిఆర్ఎస్ పేరుతో దేశ ప్రజలకు అదోగతి పాలు చేసేందుకు నడుంబిగించాడని మండిపడ్డారు. ఓబిసిల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కేసిఆర్ రాక్షస పాలన సాగుతోందని, సంగారెడ్డి జిల్లాలో గొల్ల, కుర్మలకు టిఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేస్తే దీటుగా ఎదుర్కొన్నామని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలె భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు బిట్ల మహేష్, మాజీ మంత్రి పి బాబుమోహన్, పటాన్‌చెరువు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్, యువ మోర్చా రాష్ట్ర మహిళా మాజీ ప్రధాన కార్యదర్శి గోదావరి అంజిరెడ్డి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, నాయకులు జయశ్రీ నందనం, దివాకర్, విఠల్, దేశ్‌పాండే, చంద్రశేఖర్, జగన్, మహేందర్, రామకృష్ణ, జగన్నాథ్, హన్మంత్, ఈశ్వరప్ప, నర్సింగ్, సురేందర్, సుదీర్, దేవేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలకు మంత్రి పెద్ద పీట

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :**

సిఎం కెసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా క్రీడలకు పెద్ద పీట వేస్తుండగా మంత్రి తన్నీరు హరీష్‌రావు సిద్దిపేటలో క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని 42వ వార్డు కౌన్సిలర్ కాటం శోభరఘురామ్ అన్నారు. జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో సబ్ జూనియర్ బాల, బాలికలు, సీనియర్ మెన్ అండ్ ఉమెన్ క్రీడాకారలకు రాజ్‌కుమార్, అనంతరం చారీ ప్రవీణ్, వెంకటేష్ పోటీలను నిర్వహించారు. పోటీలకు జిల్లా నలుమూలల నుంచి 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో అమె పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం కాటం శోభరఘురామ్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలో మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక చొరవ తీసుకొని క్రీడాకారుల కోసం క్రీడ హబ్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. మంత్రి హరీష్‌రావు చొరవతో నిర్మించిన క్రీడ హబ్‌లో జాతీయ, అంతర్జాతీయ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడ హబ్‌లో ఎంతో మంది క్రీడాకారులు శిక్షణ పొంది రాణిస్తున్నారని తెలిపారు. ఈ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 15 నుంచి 17 వరకు పెద్దపల్లిలో జరిగే రాష్ట్ర స్థాయిల టెన్నికాయిట్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు కాటం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి క్యాతం రాజ్‌కుమార్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కాటం రఘురామ్, క్రీడాకారులు పాల్గొన్నారు.




విజేతలకు బహుమతులు అందిస్తున్న కౌన్సిలర్ శోభరఘురామ్

# ప్రతీ గ్రామానికి ఎవెన్యూ ప్లాంటేషన్ తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శరత్. పక్కన అనదపు కలెక్టర్

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను లక్ష్యం మేరకు నిర్ణీత సమయంలోగా పూర్తిచేయడానికి ఆయా అధికారులు బాధ్యతగా, చిత్తశుద్ధితోపనిచేయాలని జిల్లా కలెక్టర్ శరత్ అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో డిఎల్‌పిఓలు, ఎంపీఓలు, ఎంపీడీవోలు, పంచాయతీ, సెక్రెటరీలు, ఈసిలు తదితరులు సమావేశం నిర్వహించి తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, ఈజీఎస్, వైకుంఠ రథాలు, బాడీ ఫ్రీజర్, ఎవెన్యూ ప్లాంటేషన్, గ్రీన్ బడ్జెట్ తదితర అంశాలపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామానికి కనీసం మూడు కిలోమీటర్ల ఎవెన్యూ ప్లాంటేషన్ ఉండాలన్నారు. గ్యాప్స్‌లో పెద్ద మొక్కలు పెట్టాలని, ఇట్టి పూర్తి బాధ్యత ఎంపీఓ లదని తెలిపారు. గ్రీన్ బడ్జెట్ 10 శాతం ప్లాంటేషన్‌కు ఖర్చు చేయాల్సి ఉంటుందని గుర్తుచేశారు. ప్రతి శుక్రవారం అన్ని గ్రామపంచాయతీలలో వాటరింగ్ డే జరగాలని స్పష్టం చేశారు. ప్రతి ఇన్స్టిట్యూట్లో వాచ్ అండ్ వార్డుని పెట్టాలని సూచించారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాలన్నీ నిర్దేశించిన కాంపోనెంట్స్‌తో పూర్తిచేసి ఆయా గ్రామాల యువత, విద్యార్థులు వినియోగించుకునేలా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇంకా క్రీడా ప్రాంగణాలకు స్థలం గుర్తించని 44 గ్రామ పంచాయతీలలో ఈనెల 26 లోగా స్థలం గుర్తించి, ఎంపీఓ, పంచాయతీ సెక్రెటరీల కో-ఆర్డినేషన్తో పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని డిఎల్పిఓలకు సూచించారు. నిర్ణీత సమయంలోగా చేయని ఎంపీఓ, పంచాయతీ కార్యదరనఇశపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. క్రీడా ప్రాంగణా లను గైడ్లెన్స్ మేరకు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలతో కో-ఆర్డినేషన్ చేసుకొని చే యించాలన్నారు. ప్రాపర్‌గా రికార్డ్ చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ఉపాధిహామీ పనులను గుర్తించి ఎస్టిమేషన్ చేయాలని, పూర్తియిన పనులకు రికార్డు చేయాలన్నారు. సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ సహకారంతో చేయా ల్సినపూర్తి బాధ్యత ఏపీవో, ఎంపీడీవోలదని అన్నారు. వైకుంఠధామాలలో అన్ని వసతులు ఉండేలా చూడాలని, వైకుంఠదామం, వైకుంఠరథం, బాడీ ఫ్రీజర్ వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్‌ను నిషేదించిందని, అట్టి విషయంలో అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజలకు అవగాహన కల్పించి ప్లాస్టిక్ వినియో గానికి బదులు ప్రత్యామ్నాయాలు వినియోగించేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ సెక్రెటరీలు, ఎంపీఓలకు సూచించారు. అదనపు కలెక్టర్ రాజర్షి షా, డిఆర్ఓ శ్రీనివాసరావు, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ సురేష్ మోహన్, ఏపీడీలు, డిఎల్‌పిఓలు, ఎంపీడీ వోలు, ఎంపీఓలు, ఏపీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





గజ్వేల్‌లో సెట్‌బ్యాక్ లేకుండా నిర్మిస్తున్న భవనాలు

# మున్సిపల్‌లో భారీగా అక్రమ నిర్మాణాలు

### చూసీ చూడనట్లున్న అధికారులు

**గజ్వేల్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో రోజురోజుకు భారీగా అక్రమ నిర్మాణాలు అనుమతులు లేకుండా చేపడుతున్నారు. మున్సిపల్ పరిధిలో గతంలో ఎన్నడూ లేనివిధంగా జి ప్లస్ ఫోర్, పెంట్ హౌజ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. బుధవారం ఓ సోషల్ మీడియా వేదికగా పెద్దఎత్తున చర్చనీయాంశంగా మారింది. మున్సిపల్ పరిధిలో గతంలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఓ భవనాన్ని తూతూ మంత్రంగా ధ్వంసం చేశారు. అధికారులు ఎవరైతే అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారో వారి వద్దకు వెళ్ళగా స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో అనుమతులు లేకుండా భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిసింది. గత మున్సిపల్ కమిషనర్ ఓ భవనం పైన స్లాబ్ కూల్చివేయడంతో కొన్ని రోజులు మున్సిపల్ పరిధిలో నిర్మాణాలు చేపట్టేందుకు భయపడ్డారు. కానీ ప్రస్తుతం వక్ఫ్‌బోర్డులలో నిర్మాణాలతో పాటు అనేక స్థలాలలో అనుమతులు లేకుండా భవనాలు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న కమిషనర్ అక్రమ నిర్మానాలపై దృష్టి పెట్టకపోవడంతో యధేశ్చగా నిర్మాణాలు చేపడుతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు నామమాత్రంగా సైట్‌ల వద్దకు వచ్చి చూసి వెళ్ళిపోతున్నారు. అధికారులకు ప్రజాప్రతినిధుల వత్తిడి ఎక్కువ కావడంతో సైట్‌ల వద్దకు వెళ్ళేందుకు జంకుతున్నారు. ఏ వార్డు ప్రజాప్రతినిధులు ఆ వార్డులో నిర్మాణం అవుతున్న ఇళ్ళకు మధ్యవర్తిగా వ్యవహరించడంతో అధికారులు పట్టించుకోవడంలేదు. వక్ఫ్‌బోర్డులో నిర్మాణాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నా అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులు సైతం అందినకాడికి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఏదిఏమైనా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయకపోతే రానున్న రోజుల్లో అధికారులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. చిన్నచిన్న గల్లీలలో మూడు, నాలుగు, ఐదు అంతస్తుల భవనాలకు అనుమతులు ఇస్తూ సెట్‌బ్యాక్ లేకుండా చేస్తున్నారు. రహదారుల పక్కకు భవనాలు నిర్మిస్తున్నా వారు సైతం సెట్‌బ్యాక్ తీసుకోకుండా రోడ్డుపైకి వచ్చే వరకు ఇళ్ళను కట్టడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం జరుగుతుంది. మున్సిపల్ శాఖ అధికారులు అక్రమ నిర్మాణాలను చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



ఏడుపాయల దుర్గమ్మను కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుంటున్న టన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ దృశ్యం

## ఏడుపాయలను దర్శించుకున్న టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్

**పాపన్నపేట, అక్టోబరు 12, ప్రభాతవార్త:** భక్తుల కొంగుబంగారాంగా విరాజిల్లుతున్న ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయాన్ని టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ బుధవారం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల ఆలయానికి చేరుకున్న నైనా జైస్వాల్ కటుంబ సభ్యులను ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, ఆలయ ఇఓ సార శ్రీనివాస్‌లు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జైస్వాల్ కుటుంబ సభ్యులను ఆశీర్వచాలు చేసిన తీర్థ ప్రసదాలు అందచేశారు. ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్ ఆలయ మర్యాదలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్రీడాకారణి నైనా జైస్వాల్ మాట్లాడుతూ వనదుర్గా భవాని మాత స్వయంభూవుగా వెలిసి భక్తుల కోరికలు తీరుస్తున్నట్లు తెలుసుకుని అమ్మవారి దర్శనానికి వచ్చినట్లు పేర్కొన్నారు. మంజీర పరవళ్ల సవ్వడి, పిచ్చుకుల కిలకిలరావాల మధ్య ప్రశాంత వాతావరణంలో కొలువున్న అమ్మవారిని దర్శించుకోవడం తమ అదృష్టంగా నైనా జైస్వాల్ అభివర్ణించారు.

# సిద్దిపేట సమీకృత మార్కెట్ దేశానికే ఆదర్శం

### ఎంఎంసీ చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట సమీకృత మార్కెట్ యార్డు మంత్రి తన్నీరు హరీష్‌రావు చొరవతో దేశానికే అదర్శంగా నిలుస్తుదని.. దినదినాభివృద్ధి చేస్తూ ప్రజలకు, రైతులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తునా న్నమని మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మార్కెట్ కమిటీలో బుధవారం పాలక మండలి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు అదేశాల మేరకు సమీకృత మార్కెట్‌లో సౌకర్యాలు కల్పిస్తూ మరో వైపు ప్లాస్టిక్ వినియోగం వలన కలిగి అనర్థాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సమీకృత మార్కెట్ యార్డును ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇటీవల మంత్రి హరీష్‌రావు నాన్ వెజ్‌కి మేక, గొర్రె మాంసంతల, కాళ్లు కాల్చే విధంగా ప్రత్యేక షెడ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని దీంతో మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మాణం చేసినట్లు తెలిపారు.

**బిఆర్ఎస్‌కు మద్దతుగా విరాళాల వెల్లువ**

టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్‌గా మారిన సందర్భంగా మార్కెట్‌లోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కూరగాయల రిటైల్ వ్యాపారులు, హమాలి, దడ్వాయి సంఘాలు స్వచ్చందంగా ముందుకు వచ్చి బిఆర్ఎస్ పార్టీకి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డికి విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా మచ్చ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ దేశ వ్యాప్తంగా మరింత బలపడుతుందన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు నాటి ఉద్యమం నుంచి నేటీ తెలంగాణ రాష్ట్ర సర్కారులో ప్రజల మధ్యలో ఉండడంతో అన్ని సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బిఆర్ఎస్‌కు మద్దతూ పలుకుతూ విరాళాలు అందిస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా నిలువాల్సిన సమయం అసన్నమైందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ గంప రామచంద్రరావు, డైరెక్టర్లు, గొల్ల కాపార్ల సంఘం అధ్యక్షులు, శ్రీహరియాదవ్, దరిపల్లి శ్రీను, కనకయ్య, టిఆర్ఎస్‌కెవి జిల్లా అధ్యక్షులు పిండి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఈనెల 16న నిర్వహించడం జరుగుతుందని..పరీక్షకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని టిఎస్ పిఎస్సీ చైర్మన్ పి.జనార్ధన్‌రెడ్డి అధికారులను అదేశించారు. బుధవారం అయన హైదారాబాద్ నుంచి టిఎస్ పిఎస్‌సి బోర్డుమెంర్లతో కలిసి జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 16న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రిలిమినరీ పరీక్షను టిఎస్ పిఎస్‌సి నిర్వహిస్తుందన్నారు. పరీక్ష నిర్వహణకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని అదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడంతో పాటు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులు ఒక గంట ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని 10.15 తర్వాత ఎవరిని లోపలికి అనుమతించొద్దన్నారు. చిన్న పొరపాటు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 16న పరీక్ష జరిగే సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు. శనివారం లోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ జిల్లాలో మొత్తం 20 పరీక్ష కేంద్రాలలో 7786 మంది అభ్యర్థులు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష రాయనున్నారని తెలిపారు. టిఎస్ పిఎస్‌సి అధికారులు సూచించిన విధంగా అన్ని సూచనలు పాటిస్తూ పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీపీ శ్వేత, అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, శ్రీనివాస్‌రెడ్డి, డిఆర్వో చెన్నయ్య, పోలీసు అధికారి మహేందర్, అర్డీఓ అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చినుకుమాటున కాలుష్య వ్యర్థ జలాలు విడుదల

**- బహిరంగంగానే హేట్రో పరిశ్రమ బరితెగింపు**

**- ప్రాణాలతో చల్లగాటమాడుతున్న వైనం**

**ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్, గ్రామస్థులు**

**సంగారెడ్డి, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామికవాడలో ఉన్న హెట్రో యూనిట్-1, పరిశ్రమ కొద్దిపాటి వర్షానికి అర్ధరాత్రి వేళలో కాలుష్య వ్యర్థ జలాలను మోటార్ల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని దోమడుగు గ్రామస్థులు, ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ తెలిపారు. అనంతరం దోమడుగు ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ కాలుష్యం వ్యర్థ జలాలు రాత్రివేళలో దోమడుగు చెరువులోకి వదులుతున్నారని తెలుసుకొని పిసిబి అధికారులకు తెలియజేయగా వారు వచ్చి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం జరిగిందని తెలిపారు. అయినా పరిశ్రమపై ఎలాంటి చర్యలు ఇంకా పూనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాసులకు కక్కుర్తిపడి పరిశ్రమ వారు కాలుష్య వ్యర్థా జ్వలాలను విడుదల చేయడం మూలంగా దోమడుగు పూర్తిగా వాయువు, జల కాలుష్యంతో నిండపోయిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగడానికి నీరు లేక పశువులు మృత్యువాత పడుతున్నాయి. చెరువులో చేపలు చనిపోయి ముదిరాజులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. వాలు, జల కాలుష్యం వల్ల పుట్టబోయే పిల్లలు అంగవైకల్యంతో జన్మిస్తున్నారని ఇప్పిటికైనా అధికారులు పట్టించుకోని దోమడుగు గ్రామాన్ని, అక్కడ నివసించే ప్రజలను రక్షించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ప్రాణ రక్షణ కోసం భావితరాల భవిష్యత్తు కోసం అమరనిరాహార దీక్ష ముక్కుముడిగా గ్రామస్థులతో కలిసి చేస్తామని తెలిపారు.



నీటి శాపుల్స్‌ను సేకరిస్తున్న అధికారులు



చెరువును పరిశీలిస్తున్న గ్రామస్థులు, ఎంపీటీసీ



చిన్నశంకరంపేటలో పిల్లలకు బిస్కెట్లను పంపిణీచేస్తున్న బిజెపి నేతలు

## అంగన్‌వాడీ కేంద్రంలో సమస్యలపై ఆరా...

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజుల పరి శీలించి పిల్లలతో మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వంతో పోట్లాడైన సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మంగళి యాదగిరి, జిల్లా బిజెవైఎం ప్రధాన కార్యదర్శి పోగుల రాజు, మండల ఉపాధ్యక్షులు మెడి స్వామి, పట్టణ అధ్యక్షులు ఆకుల రాజు, జిల్లా నాయకులు వెంకన్న, మూర్తి అశోక్, బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు భూపాల్, మండల ఓబిసి అధ్యక్షులు వెంకట్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి స్వామి, తుపాకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రుణాలను సకాలంలో చెల్లించాలి



చిన్నశంకరంపేటలో మాట్లాడుతున్న డీపీఎం మోహన్

**చిన్నశంకరంపేట అక్టోబర్ 11,ప్రభాతవార్త:** మహిళా సంఘాలు బ్యాం కుల నుంచి పొందిన రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి పాటుపడాలని డీపీఎం మోహన్ సూచించారు. బుధవారం చిన్నశంకరం పేటలోని మహిళా సమాఖ్య భవనంలో నిర్వహించిన అధికారుల సమా వేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళా సంఘాలకు రుణాలను అందించి నూతన వ్యాపారాలు ప్రారంభిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.నేటివరకు రుణాలు మంజూరుకాని మహిళా సంఘాల వివరా లను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో బ్యాంకు లింకేజీ డిపిఎం వెంకటే శం, ఇంచార్జి ఏపీఎం యశోద, సీసీలు కిషన్,నాగరాజు,ధనలక్ష్మీ పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి : సర్పంచ్



లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందిస్తున్న సర్పంచి జ్యోతి

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహ కరించాలని చిన్నశంకరంపేటమండలం జంగరాయి గ్రామ సర్పంచి బందెల జ్యోతిప్రభాకర్ కోరారు. బుధవారం గ్రామంలోని నూత నంగా మంజూరైన పెన్షన్ ధృవపత్రాలను ఆమె అందించారు. గ్రామంలో పరిశుభ్రతపై గ్రామస్థులు పారిశుధ్య కార్మికులకు సహకరించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు శ్రీపాల్, నర్సింలు, సిద్దిరాలు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా మన్నె శ్రీనివాస్



నియామక పత్రం అందజేస్తున్న జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి

**శివ్వంపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** శివ్వంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన మన్నె శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్, నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు రియాజ్ అలీ, ఉపాధ్యక్షులు సందీప్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్‌ను బలో పేతం చేయడానికి కృషి చేస్తామని వారు అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్‌గౌడ్ మాట్లాడుతూ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డ మన్నె శ్రీనివాస్‌ను ఆయన అభినందించారు.

## మహిళలు ఇతరులకు ఉపాధి కల్పించే విధంగా ఎదగాలి

**మెదక్ డిఆర్‌డివో శ్రీనివాస్**




మాట్లాడుతున్న డిఆర్‌డివో శ్రీనివాస్

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** మహిళలు స్వయం ఉపాధితో పాటు తామ అభివృద్ధి చెందుతూ, నలుగురికి ఉపాధి కల్పించాలని మెదక్ డిఆర్‌డివో శ్రీనివాస్ సూచించారు. రామాయంపేట లోని స్టేట్‌బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు మగ్గం, పెయింటింగ్‌లో శిక్షణ ఇచ్చేందుకు బుధవారం నాడు జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ మహిళలు తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగు పరుచుకోవాలని ఆయన సూచిం చారు. ఈనెల 17నుండి రామాయంపేటలో నైపుణ్య శిక్షణ ప్రారంభం అవు తుందని సంస్థ డైరెక్టర్ వంగా రాజేంద్రప్రసాద్ తెలిపారు. రామాయంపేట పరిసరాల్లో ఉన్న మహిళలు సంగారెడ్డికి వెళ్లి శిక్షణ తీసుకోవడంలో ఇబ్బంది గ్రహించి రామాయంపేటలో శిక్షణ ఏర్పాటు చేసినట్లు అదనపు డిఆర్‌డివో భీమయ్య తెలిపారు. శిక్షకులు శివశంకర్, ఫరీదతో పాటు ఏపిఎం రాములు, వెంకటస్వామి, డిఎంజీ నాగరాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో దుస్తుల పంపిణీ

**నిజాంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో గల ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థు లకు ఏకరూప దుస్తులను ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, పాఠశాల దాత ప్రముఖ సంఘసేవకుడు పంజా మహేందర్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మెన్ బాగులు, తెరాస నాయకులు లక్ష్మీనర్సింలు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాలో మత్స్యశాఖ పరిశ్రమను ఏర్పాటు చేయాలి

### దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు



చెరువులో చేప పిల్లలన వదులుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**మిరుదొడ్డి/తొగుట, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** ప్రాజెక్టుల ఖిల్లా అయిన జిల్లాలో మత్స్యశాఖ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. మం డల కేంద్రంలోని పెద్దచెరువులో బుధవారం సర్పంచ్ రాములు,ఎఎంసి చైర్మన్ వల్లాల సత్య నారాయణతో కలిసి చేప పిల్లలను వదిలారు. అనం తరం అయన మాట్లాడుతూ దుబ్బాక నియోజక వర్గంలో మల్లన్నసాగర్ రిజర్వాయర్‌తో పాటు రంగ నాయకసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులు ఉన్నా యని రిజర్వాయర్లలో గోదావరి నీళ్ల పుష్కలంగా ఉన్నాయని ఆంధ్ర ప్రాంత నుంచి చేప పిల్లల దిగు మతి చేసుకోకుండా జిల్లాలో ఉన్న మూడు రిజ ర్వాయర్లలో చేప పిల్లలను ఉత్పత్తి చేసే దిశగా మచ్చ పరిశ్రమను స్థానికంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాని కోరారు. మత్స్య పరిశ్రమను ఏర్పాటు చేస్తే కార్మికులకు ఉపాధి లభిస్తుందన్నారు. రిజర్వా యర్లలో నీరు పుష్కలంగా ఉన్నందున అక్టోబర్, నవంబరు మాసంలో చేప పిల్లలను వదలకుండా జూన్, జూలై మాసంలో చేప పిల్లలను వదిలితే మచ్చ కార్మికులకు అధిక ప్రయోజనం కలుగుతుంద న్నారు.కార్యక్రమంలో ఎంపిటిసి సుతారి నర్సింలు, మండల బిజెపి అధ్యక్షులు దేవరాజు, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి మాజీ ఎంపిటిసి గొట్టం బైరయ్య, బిజెపి నాయకులు మొగుళ్ల మల్లేశం, తోకల శ్రీనివాస్‌రెడ్డి, తోట భూపాల్‌రెడ్డి, నక్క రాములు, జిగిరి అమర్, కనక రాజు, మద్దెల రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

**తొగుటలో...**
ఆంధ్ర ప్రాంతం నుంచి చేప పిల్లలను తీసుకు రాకుండా మల్లన్నసాగర్‌లోనే చేప పిల్లలను పెంచా లని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. మండల పరిధిలోని కాన్గల్ పెద్దచెరువులో బుధవా రం చేపపిల్లలను వదిలారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేప పిల్లల పెంపకంతో మచ్చ కార్మికులకు ఉపాధి లభిస్తుందన్నారు.కాన్గల్ చెరువు లో 75 వేల చేప పిల్లలను వదలడం జరిగింద న్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయ కులు, అధికారుల తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మున్నూరు కాపులు జిల్లా నాయకులు

## మున్నూరు కాపు రాష్ట్రస్థాయి సమావేశం

**శివ్వంపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** మున్నూరు కాపు సంఘం రాష్ట్ర స్థాయి మొదటి ప్లీనరి సమావేశాన్ని వరంగల్‌లోని మాతా గార్డెన్స్‌లో నిర్వ హించారు. ప్లీనరీలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బట్టి జగపతి, కల్లూరి హనుమంతరావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దేమె యాదగిరి, మెదక్ కోఆర్డినేటర్ వీర్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో మున్నూరు కాపుల బలోపేతంతో పాటు గ్రామస్థాయిలో దిశానిర్దేశం చేశారు. సమావేశంలో రాష్ట్ర కోశాధికారి విష్ణుజగతి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్‌లతో పాటు 33 జిల్లాల అధ్యక్షులు, మండల కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## 'దళితబంధు'ను దళితులందరికీ అమలు చేయాలి

**ఎమ్మార్పీఎస్ టీఎస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి బాలసాయి హరిప్రసాద్**



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**వెల్దుర్తి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** దళితబంధు పథకాన్ని దళితులందరికీ అమలు చేయాలని మ్మార్పీఎస్ టీఎస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి బాల సాయి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు బుధవారం మాసాయిపేట మండల కేంద్రంలో తహశీల్దార్ మాలతికి వినతిపత్రం సమర్పించారు. అలాగే వెల్దుర్తి లోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జగదీశ్వరచారికి వినతిపత్రం సమ ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన దళితబంధు పథకాన్ని నియోజకవర్గంలోని ప్రతి మండలంలోని దళితులందరికీ దళితబంధు పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ, సాయిబాబా, మాసాయిపేట మండల అధ్యక్షులు దుర్గపతి, జిల్లా నాయకులు లింగం, మండల అధికార ప్రతినిధి స్టేషన్ దాసు, సహాక కార్యదర్శి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ యువత మండల అధ్యక్షుడిగా దర్జి రాజు

**కొల్చారం, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** కొల్చారం మండల యువత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మండల పరిధిలోని సంగాయిపేట గ్రామానికి చెందిన దర్జి రాజు నియమితులయ్యారు. ఈ మేరకు రాజుకు నియమాక పత్రం అందజేసి నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల యువత కాంగ్రెస్ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నియాకులు, నియోజకవ్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 12, ప్రభతవార్త:** ఈనెల 14 నుంచి 18 వరకు విజయ వాడలో జరిగే సీపీఐ 24వ జాతీయ మహాసభలకు తరలివెళ్లాలని మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్ పిలుపునిచ్చారు. ఘట్‌కే సర్ బస్‌టెర్మినల్ ఆవరణలో బుధవారం సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో జాతీయ మహాసభల గోడపత్రికను విడుదల చేశారు. ఈసందర్భంగా మండల కార్యదర్శి ఈశ్వర్ మాట్లాడుతూ ఈనెల 14 నుంచి విజయవా దలో జరిగే జాతీయ మహాసభలకు సీపీఐ నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రజాసంఘాలు అధిక సంఖ్యలో తరలివెళ్లి సభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జయచంద్ర, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సదాశివ పాల్గొన్నారు.



చెరువులో చేప పిల్లలను వదులుతున్న సర్పంచి గోదావరి తదితరులు

## కులవృత్తులకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత : సర్పంచ్

**కొల్చారం, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కులవృత్తులకు చేయూత నందించి వారి ఉపాధిని మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందని సర్పంచి తిరుణగారి గోదావరి వెంకటరాములు అన్నారు. బుధవా రం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలోని గుడ్డివాని కుంట, కొత్త కుంట చెరువుల్లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏడీఏ రజినితో కలిసి సర్పంచి తిరుణగారి గోదావరి వెంకటరాములు చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్ల, రోహు, బంగారు తీగ మూడురకాల 31,680 చేప పిల్లలను చెరువుల్లో విడుదలచేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం మత్స్య కారులకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుందని, నీలి విప్లవంలో భాగంగా ప్రభుత్వం మత్స్యకారుల జీవితాల్లో వెలుగు నింపుతుందని, చేపల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులకు ప్రభుత్వం చేయూతనంది స్తుందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచి కె.కృష్ణ, కర్రె నారాయణ, నారా యణ, మల్లేశం, యాదయ్య, లింగం, భిక్షపతి, బాలకృష్ణ, ఏగొండ, సుధా కర్, శేఖర్, దుంపల ఎల్లం, సాయిలు, వెంకటరాములు పాల్గొన్నారు.

## సింగూరు ప్రాజెక్టు నుంచి నీటి విడుదల

**-తహసీల్దార్ చంద్రశేఖర్‌రావు**

**కొల్చారం, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** సింగూర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల వల్ల ప్రాజెక్టుకు 7 వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుందని, దీంతో వరద గేట్ల ద్వారా నీటిని విడుదల చేసినట్లు తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు తెలిపారు. ప్రాజెక్టు దిగువ ప్రాంతాల వారు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంజీరా నంది పరివాహక ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పశువులు, గొర్రెల కాపరులు, చేపల వేటకు వెళ్లేవారు నదిలోకి వెళ్లవద్దని సూచించారు.

## ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి

**-తొగుట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతిస్వామి**

**పెద్దశంకరంపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని తొగుట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొప్పోల్ ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో సహజానంద స్వామి ఆరాధన ఉత్సవాలలో పాల్గొని భక్తులకు మార్గనిర్దేశనం చేశారు. కొప్పోల్ ఉమా సంగమేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, అభిషకాలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని, దైవభక్తి కలిగి ఉండాలన్నారు. మానవ సేవే మాధవ సేవ అని, ఇతరులకు తమవంతు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు సీతారామారావు, రాజశేఖర్ పటేల్, గాండ్ల సంగమేశ్వర్, కొత్తపేట శంకరయ్య, పూజారి సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీకై ఓటర్లుగా నమోదు చేసుకోండి

**దోమ.అక్టోబర్ 12 ప్రబాతవార్త :**
రంగారెడ్డి,హైదరాబాద్, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజక వర్గ ఎన్నికకు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని పిఆర్‌టియు రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు కృష్ణయ్య,దోమ మండల పిఆర్‌టియు అధ్యక్షులు కేశవులు తెలిపారు. బుదవారం మండల పరిధిలోని మోత్కూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో ఓటర్ల నమోదు కార్యక్రమం జరిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో ఉపాధ్యాయుల ప్రదాన సమస్యలైన ప్రమోష న్లు,బదిలీలు చేపట్టే విదంగా రాష్ట్ర సంఘం కృషి చేస్తుందని అన్నారు. 2003 డిఎస్‌సి వారికి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయడం, 398 ఉపా ధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వడం,317 జివో ద్వారా స్థానికత నష్టపోయిన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడం జరుగు తుందని తెలిపారు. పాఠశాలలో స్కావెంజర్ల నియామకం, కస్తూరిబాగాందీ పాఠశాల ఉపాధ్యాయుల సమస్య పరిష్కరించడం,ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కరెంటు ఇవ్వడం కొరకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా గుర్రంచెన్నకేశవరెడ్డి బరిలో ఉన్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల ప్రదానకార్య ప్రబాకర్‌రెడ్డి,జిల్లా అసోసియెట్ అద్యక్షులు వేణు గోపాల్, మండల అసోసియెట్ అద్యక్షులు ప్రకాశ్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాఠశాలలను సందర్శించిన మండల విద్యాధికారి నీలకంఠం



ఉపాధ్యాయులకు సలహాలు, సూచనలు ఇస్తున్న మండల విద్యాధికారి నీలకంఠం

**కొల్చారం, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని రాంపూర్ ప్రాథమికోన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను మండల విద్యా ధికారి నీలకంఠం బుధవారం ఆకస్మికంగా సంద ర్శించారు. మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధన (ఎఫ్ఎల్ఎన్) తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా పాఠ్య, పీరియర్ ప్రణాళికలను పరిశీలించి తరగతి గదిలో వాటిని అమలు జరుగుతున్న తీరును, పిల్లల ప్రతిసనపందనను బేరీజు వేసి సంతృప్తి వ్యక్తం చేశారు. తదనంతరం ఉపాధ్యాయులు సందేహాలను నివృత్తి చేస్తూ సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రమైన కొల్చారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలి కోన్నత పాఠశాలల్లో మన ఊరు-మన బడి పథ కంలో భాగంగా జరుగుతున్న వివిధ పనులను మండల విద్యాధికారి నీలకంఠం పర్యవేక్షించారు. అంతకుముందు ఉదయం స్థానిక మండల వనరుల కేంద్రంలో మండల పరిధిలోని పాఠశాల సముదా యాల ప్రధానోపాధ్యాయులు, మండల సముదాయ స్థాయి ఆర్పీలు, సీఆర్పీలతో ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు కార్యక్రమ అమలు పర్యవేక్షణ గురించి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలల పర్య వేక్షణలో పాటించాల్సిన విధానాలు, విద్యార్థులు కనీస అభ్యసనా స్థాయిలు బలోపేతం గురించి అవగాహన పరిచారు. ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి నర్సింలు మాట్లాడుతూ పర్యవేక్షణ బృం దాలు మండల, సముదాయ స్థాయిలో పాఠశాల లను సందర్శించి పర్యవేక్షక యాప్‌లో వివరాలను నమోదు చేసే విధానం గురించి వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు ఖాజాఅలీ, శ్రీనివాస్, మం డల, సముదాయ స్థాయి ఆర్పీలు, సీఆర్పీలు, మం డల వనరుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోనాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు సర్పంచ్ చంద్రకళ, ఉపసర్పంచ్ దీపక్‌రెడ్డి ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏకరూప దుస్తులతో పాటు, చదువుకోవడానికి పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, వారానికి మూడుసార్లు పోషకాహారమైన గుడ్లు లాంటివి ఇస్తూ విద్యార్థు లను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐరేని రవీందర్‌గౌడ్, ఎస్‌బిఆర్ మహేశ్వరి, జి. నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులో రాణించాలి : సర్పంచ్

**నర్సా పూర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి పట్టుదలతో చదివి రాణించాలని పెద్దచింతకుంట గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్ పేర్కొన్నారు. బుధవారం పెద్దచింతకుంట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రాథమికపాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ యూని ఫామ్‌లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాల మణి, కోఆప్షన్ సభ్యులు లక్ష్మణ్, తిరుపతి,ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువరైతులు ఆర్థికంగా ఎదగాలి : ఏవో రాజ్‌నారాయణ

**మెదక్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** యువ రైతులు వ్యవసాయంపైనే ఆధారపడకుండా ఇతర రంగాల ద్వారా అదనపు ఆదాయం పొందే విధం గా కృషిచేయాలని రామాయంపేట మండల వ్యవసాయాధికారి రాజ్‌నారా యణ సూచించారు. బుధవారం ఆయన స్థానిక వ్యవసాయశాఖ కార్యాల యంలో యువ రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పారిశ్రామికవేత్తల అభివృద్ధి ఫౌండేషన్, అంతర్జాతీయ ఎరువుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 45 రోజుల పాటు వ్యవసాయం, అనుబంధ రంగాల అంశాలపై శిక్షణ పొందిన రైతులకు నతోటి రైతులకు ఉపయోగపడే విధంగా డిజిటల్ మాధ్యమం ద్వారా బ్యాం కింగ్ సేవలను అందించడానికి ఈ సంస్థ యువ రైతులకు ఆర్థికంగా తోడ్పాటునందిస్తుందన్నారు. డిజిటల్ మాధ్యమం ద్వారా గ్రామ స్థాయిలో బ్యాంకింగ్ సేవలను అందిచండంతో పాటుగా, రైతలకు క్షేత్రస్థాయిలో వారికి కావాల్సి న వ్యవసాయ అవసరాలకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కొనుగోలుకు డబ్బులను అతిసులువుగా ఆధార్‌కార్డు ద్వారా, వేలి ముద్రలు, ద్వారా, డెబిట్‌కార్డు ద్వారా బ్యాంకుకు వెళ్లకుండానే రుసుము చెల్లించి డబ్బులు పొందే అవకాశం ఉన్నందున రైతు ముంగిట్లో బ్యాంకింగ్ సేవలుతో పాటుగా, ఈ బ్యాంకింగ్ సేవలను నిర్వహిస్తున్న యువరైతులకు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందని వివరించారు.

## పిల్లలకు సమాజంపై అవగాహన కల్పించాలి

**పెద్దశంకరంపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** నేటి పరిస్థితుల్లో పిల్లలకు సమాజంపై అవగాహన కల్పించాల్సి నబాధ్యత మహిళలపై ఎతైనా ఉందని మహిళా శక్తి జిల్లా కోఆర్డినేటర్ కవిత అన్నారు. బుధవారం పెద్దశంకరం పేట పట్టణంలోని పూసల గల్లిలో తొమ్మిదో నెంబర్ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారం అందించడమే కాకుండా వారికి సమా జం పట్ల ఎలా ఉండాలనే విషయాలపై కూడా అవగాహన కల్పించాలని అన్నారు. అత్యవసర సమయంలో మహిళలు చైల్డ్ వెల్ఫేర్ నెంబర్ 1098 కు సమాచారం అందించవచ్చని పేర్కొన్నారు. అలాగే మహిళలు తమ రక్షణ కోసం 181 నెంబర్‌కు ఫోన్ చేసి తమ పరిస్థితిని వివరించి వారి నుండి సహాయ పొందవచ్చని ఆమె పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలు పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని అందించడమే కాకుండా తల్లులకు కూడా పౌషకాహారాన్ని అందిస్తున్నాయని, వీటిని తల్లులు, పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సరళ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్‌లో వరిపంటపై క్షేత్రప్రదర్శన

**మెదక్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** అంతర్జాతీయ ఎరువుల అభివృద్ధి సంస్థ, వాల్‌మార్ట్ సహకారంతో రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో వరిపంటలో క్షేత్ర ప్రదర్శం, అవగాహన కార్యక్రమం బుధ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ సైంటిస్ట్ మురళీ మోహన్, మనిదీప్ మాట్లాడుతూ వరి పంటలో కాండం తొలుచు పురుగు ఆకు చుట్టు పురుగు ప్రభావం వల్ల దిగుబడిలో 20 నుండి 30 శాతం తగ్గే అవకాశం ఉన్నందున ప్రారంభ దశనుండే లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయడం, వేప సంబంధిత నూనెను పిచికారి చేయడం, తాడు లాగడం, పక్షి స్థావరాలను ఏర్పాటు చేయాలని రైతులకు సూచించారు. కానీ రైతులు కేవలం రసాయన పురుగు మందులు అధికమోతాదులో వాడటం వల్ల నేల, నీరు, వాయు కాలుష్యంతో పాటుగా పిచికారీ చేసేటు వంటి రైతుల ఆరోగ్యంపై తీవ్ర దుష్పరిణామాలు ఉన్న నేపథ్యంలో రైతులు సూచించిన మేరకే పురుగు మందులు వాడాలని మోతాదు మించి పురుగు మందులు వాడినట్లయితే పురుగులకు రోగనిరోధక శక్తి పెరిగి వీటి నివార ణకు ఎక్కువ మోతాదులో మందులు పిచికారిచేసుకోవాల్సి ఉంటుంద న్నారు. దీనివల్ల పెట్టబడి ఖర్చులు పెరుగుతాయని చెప్పారు. ఈ సంద ర్భంగా అంతర్జాతీయ ఎరువుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ఎన్ఆర్ 15048 వరి పంటను పరిశీలించి ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు తీసుకోవాల్సి న జాగ్రత్తల గూర్చి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయికృష్ణ, రైతులు, సంస్థ ప్రతినిదులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా టిఆర్ఎస్ పార్టీ

**-ఇఫ్కో జాతీయ డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి**

**మెదక్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** పార్టీకోసం పనిచేసేవారికి టీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని ఇఫ్కో జాతీయ డైరెక్టర్ ఎం.దేవేందర్‌రెడ్డి అన్నారు.ఇటీవల రామాయంపేట మండలం ఝాన్సీ లింగాపూర్ గ్రామానికి చెందిన కలవాల ఎల్లం, నిజాంపేట మండలం జెడ్‌చెరువు తండాకు చెందిన రమావత్ లక్ష్మణ్ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందడం జరిగింది. అలాగే హవేళిఘనపూర్ మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన పుసుపునూరి దేవమ్మ రోడ్డు ప్రమాదంలో మరణించారు. వీరు టీఆర్ఎస్ ప్రమాద బీమా సభ్యత్వం పొందడంతో బీమా పథకం కింద మంజూరైన ముగ్గురు లబ్ధిదారులకు 2 లక్షల చొప్పున రూ.6,00,00 మూడు చెక్కులను మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్లు జయరాజ్, కిశోర్, గంగాపూర్ సర్పంచి పద్మ, రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి, సాయిరాం, మధు, ఉమర్, ఝాన్సీ లింగాపూర్ మాజీ సర్పంచి రామకిష్టయ్య పాల్గొన్నారు.



చెక్కులను అందజేస్తున్న ఇఫ్కో జాతీయ డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**హవేళిఘనపూర్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామంలో బుధవారం జరిగింది. హవేళిఘనపూర్ పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు బూర్గుపల్లి గ్రామానికి చెందిన అబ్రబోయిన రమేష్ (40) ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందాడు. మృతుడు రమేష్ మెస్త్రీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో రమేష్ పని చేయకుండా త్రాగడంతో భార్య, భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. మృతుడు రమేష్ భార్య పోచమ్మ కాపురానికి రాకపోవడంతో పలుమార్లు గ్రామపెద్దలు పంచాయితీ చేసి రమేష్ తీరు మార్చుకోవాలని హెచ్చరించి భార్య పోచమ్మ ను కాపురానికి పంపారు. గత కొన్ని రోజులుగా రమేష్ అనారోగ్యానికి గురైనా పోచమ్మ కాపురానికి రాకపోవడంతో మంగళవారం రాత్రి ఇంట్లో దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని మెదక్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మృతుని తల్లి మల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళి తెలిపారు.



కరపత్రం విడుదల చేస్తున్న దృశ్యం

### గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై
## 14న దుద్దెడలో మహాసభలు

**కొమురవెల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** గీత కార్మికుల సమస్యలపై చర్చించడానికి జిల్లాలోని దుద్దెడ వైష్ణవి ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 14న తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా రెండో మహాసభలను నిర్వహించడం జరుగుతుందని సంఘం ప్రతినిధులు బండకింది అరుణ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం మండలకేంద్రంలోని నర్సింగరావుగౌడ్ అతిథిగృహంలో కొమురవెల్లి గౌడ సంఘం సభ్యులు మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన వాల్‌పోస్టర్లను అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాల్లో గీత కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గీత కార్మికులు వృతిలో భాగంగా ప్రమాదాలకు గురై వికలాంగులుగా మారిన పోరపాటున మృతి చెందిన బాధిత కుటుంబాలను అదుకోవడంలో ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి గీత కార్మికులు పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో ముత్యం పర్శరాములు, బండి రమేష్, దొమ్మాట అంజయ్య, ముత్యం పర్శరాములు, కరుణాకర్, బత్తిని నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు దళితబంధు అందించాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

**తొగుట, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకాన్ని వెంటనే అమలు చేసి పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం తొగుటలోని తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల్లో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బొంబాయి వెంకట్, లింగాల కృష్ణ, స్వామి, నరసింహులు, కర్ణాకర్, లింగం, బాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలలను తనిఖీ చేసిన డిఇవో



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న డిఈఓ

**నంగునూర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** మండలంలోని ము ంగ్రాయి ప్రాథమికోన్నత పాఠశాల, రాజగోపాల్‌పేట ప్రాథమిక,ఉన్నత పాఠశాలలు, పాలమాకుల ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఈ.శ్రీనివాస్‌రెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన పాఠశాలలో హాజరు రిజిస్టర్‌లను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న బోధన విషయాలపై ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోధన తోపాటు పౌష్టికాహారమైన మధ్యాహ్న భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం వండుతున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. అయన వెంట సెక్టోరియల్ అధికారి రామస్వామి, అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రావు, బీరకాయల తిరుపతి, పొన్నాలమల్ల రాములు, నీరజ, వినోద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### తాటి చెట్లను నరికినవారిపై చర్యలు తీసుకోవాలి



ఎస్ఐ దామోదర్‌కు ఫిర్యాదు చేస్తున్న గౌడ సంఘం నాయకులు

**హుస్నాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త :** పట్టణ శివారులో గల తాటి చెట్ల గొలలను నరికిన వారిని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు పూదరి వరప్రసాద్‌గౌడ్ బుధవారం ఎక్సైజ్ ఎస్ఐ దామోదర్‌కు సంఘం నాయకులతో కలసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాటిచెట్ల గొలలను నరికిన వారిని గుర్తించి వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తాటి చెట్ల గొలలను నరకడం వల్ల ముగ్గురు గీత కార్మికులు రోడ్డున పడ్డారని నిందితులను గుర్తించి వారిని శిక్షించడంతో పాటు నష్టపోయిన గీత కార్మికులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు తాళ్లపలి శ్రీనివాస్‌గౌడ్,పచ్చిమట్ల రాజయ్య గౌడ్, మల్లేశంగౌడ్, సత్యనారాయణగౌడ్, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

### విఆర్ఎల సమస్యలను పరిష్కరించాలి
#### -సంఘం జెఎసి డివిజన్ గౌరవ అధ్యక్షుడు మల్లిఖార్జునరెడ్డి

**హుస్నాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త :** విఆర్ఎలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని విఆర్ఎల జెఎసి హుస్నాబాద్ డివిజన్ గౌరవ అధ్యక్షుడు అయిలేని మలి ్లఖార్జునరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం హుస్నాబాద్‌లో విఆర్ఎల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విఆర్ఎలు న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 80రోజులుగా సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోగా శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే ప్రభుత్వం లాఠీ చార్జీతోపాటు అక్రమ కేసులు పెట్టడం సరికాదన్నారు. ఇప్పటికైనా విఆర్ఎలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కవ్వ వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా జెఎసి నాయకులు భవాణి, సమ్మయ్య, తిరుమల, ప్రసాద్,రాజు, మహేందర్‌రెడ్డి, రాజయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మల్లిఖార్జునరెడ్డి

# సమన్వయంతో సమస్యలు పరిష్కారం

◆ మర్కుక్‌లో జూనియర్ కళాశాల ఏర్పాటుకు తీర్మానం.. ◆ మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి పాండుగౌడ్

**మర్కుక్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):** గ్రామాల్లో సభ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో పరిష్కరించాలని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలు కోరారు. మండలకేంద్రం మర్కుక్‌లోగల ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనంలో బుధవారం మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు పాండుగౌడ్ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన నివేదికలను సభలో చదివి వినిపించారు. అనంతరం గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలను ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకురాగా ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని సూచించారు. మంజూరైన నూతన పెన్షన్లలో అర్హులైన వారికి రాకపోవడం పట్ల ఎంపిటిసి కృష్ణయాదవ్ ప్రశ్నించగా ఎంపిడిఓ ప్రవీణ్ అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరయ్యే విధంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం మండలకేంద్రం మర్కుక్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు సభ్యులు ఆమోదించి తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి పాండుగౌడ్ మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశంలో సభ దృష్టికి వచ్చిన సమస్యలను మూడు నెలల్లో జరిగే సమావేశం వరకు పరిష్కారం అయ్యే దిశగా కృషి చేయాలని సూచించారు. జరుగుతున్న సమావేశంలో గ్రామాల్లో ఉన్న ఎన్నో సమస్యలు దృష్టికి వచ్చినప్పటికీ పరిష్కారం కాకపోవడం పట్ల ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. రెవెన్యూకు సంబంధించిన పలు భూ సమస్యలు పరిష్కారం అయినప్పటికీ మరిన్ని చిన్నపాటి సమస్యలు నెలకొన్నాయని పలువురికి భూ సమస్య ఉండడంతో రైతుబంధు రావడంలేదని,ఎలాంటి భూ సమస్యలు లేకుండా చూడాలని తహసీల్దార్ భవానికి సూచించారు.సమావేశంలో తహసీల్దార్ భవాని, ఎంపిడిఓ ప్రవీణ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ప్రవీణ్, ఎంపిటిసిలు నరేందర్, ధనలక్ష్మి కృష్ణ, లక్ష్మినర్సమ్మ, చైతన్యశంకర్‌రెడ్డి, సర్పంచ్‌లు భాగ్యబిక్షపతి, గాయత్రిబాల్‌నర్సయ్య, మాధవిరాజిరెడ్డి, లక్ష్మిరాములుగౌడ్, అశోక్, నర్సింహులు, ఎంఈఓ ఉదయభాస్కర్‌రెడ్డి, ఏఓ నాగేందర్‌రెడ్డి, మెడికల్‌ఆఫీసర్ డాక్టర్ మెరుగు శ్రీనివాస్, ఎంపిఓ రాజలింగం, విద్యుత్ ఏఈ సుధీర్, మిషన్ భగీరథ ఏఈ తిరుమల్‌రెడ్డి, ఆర్ఐ బాలకృష్ణమూర్తి, ఈజిఎస్ టిసి రాజు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎంపిపి పాండుగౌడ్



జిపి సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న దృశ్యం

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**రాయపోల్, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రజాహిత పౌండేషన్ వ్యవస్థాపకులు, దుబ్బాక నియోజకవర్గ టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మామిడి మోహన్‌రెడ్డి మామ గారు న్యాలమడుగు బాల్‌రెడ్డి జ్ఞాపకార్థం జిల్లాలో ఉత్తమ విద్యాధికారిగా ఎంపికైన ఎంఈఓ నరసమ్మను అదే విధంగా మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులను, అలాగే పదవ తరగతిలో 10 జిపి సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు కరుణాకర్, సత్తయ్య,కిష్టారెడ్డి, ఉపాధ్యాయులు, బాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు, ప్రజాహిత పౌండేషన్ సభ్యులు జనార్ధన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, తుప్పతి ప్రవీణ్, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు

### బిజెపి కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడిగా వేణుగోపాల్‌రెడ్డి

**హుస్నాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త :** బిజెపి కిసాన్ మోర్చ సిద్ది పేట జిల్లా ఉపాధ్యక్షుడిగా హుస్నాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు కవ్వ వేణుగోపాల్‌రెడ్డిని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు కూరెల్లి జశ్వంత్‌రెడ్డి బుదవారం రోజున ఉత్తర్వూలు జారీ చేశారు.ఈ సందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు కిసాన్‌మోర్చలో అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షునితో పాటు జిల్లా కార్యదర్శి పన్యాల విష్ణువర్ధన్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**దుబ్బాక, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** మండలంలోని పద్మనాభునిపల్లి గ్రామంలో కండ్లకొయ్య రవి కుమారుడు కండ్లకొయ్య వినోద్ ఇటీవలే మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రఘునంధన్ రావు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించాడు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట ఉప సర్పంచ్ హమర్, బిజెపి నాయకులు పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ చింత సంతోష్ కుమార్, సుంకు ప్రవీణ్ కుమార్, దేవరాజు, తదితరులు ఉన్నారు.

## ఆపదలో ఉన్నవారికి అండ సిఎం సహాయనిధి
#### -మెదక్ ఎంపి, సిద్దిపేట జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి

**దుబ్బాక (అక్బర్‌పేట్‌భూంపల్లి), అక్టోబర్ 12, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని, ఆరోగ్యశ్రీ పథకంతో పాటు సీఎం సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నారని మెదక్ ఎంపి, సిద్దిపేట జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. అక్బర్‌పేట్‌భూంపలి మండలంలోని భూంపల్లికి చెందిన పూజశ్రీ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలుకు మేరుగైన వైద్యం కోసం సీఎం సహాయ నిధి ద్వారా రూ. 2.5 లక్షలు మంజూరి చేయించి పూజ తండ్రి కుమార్ గౌడ్‌కి చెక్కుని బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి ఒక సంజీవనిగా మారిందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు.

### బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**దుబ్బాక, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** దుబ్బాక పట్టణంలో చెల్లాపూర్ 2వ వార్డులో ఏ కుటుంబంలో ఎలాంటి ఆపద వచ్చిన మొదటగా ఆదుకునేది, వార్డులో ప్రజల కన్నీరు తూడుస్తూ, ప్రజలను కంటికి రెప్పాల కాపాడుకుంటుంది వార్డు కౌన్సిలర్ గోనెపల్లి దేవలక్ష్మిసంజీవ రెడ్డి అని వార్డు బిఆర్ఎస్ అధ్యక్షుడు దుబ్బాక రవి పేర్కొన్నారు. ఇదే వార్డులో గత వారం రోజుల క్రింత దివ్యాంగుడైన దుబ్బాక శ్రీను మరణించడంతో బుధవారం దశదిన కర్మ సందర్భంగా 50 కేజీల బియ్యన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు స్వామి, ప్రకాష్, నిఖిల్, మహేష్, గుండెల్లి కిష్టయ్య, తదితరులు ఉన్నారు.



ఆవిర్భావ వేడుకల్లో మాట్లాడుతున్న బిఎంఎస్ నాయకులు

## ఘనంగా బిఎంఎస్ ఆవిర్భావ వేడుకలు

**గజ్వేల్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్‌లో బుధవారం బిఎంఎస్ ఆవిర్భవించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు టి.శ్రీనివాస్‌చారి జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి సల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం యాజమాన్యంతో పోరాడి నిరంతరం అనేక విజయాలు సాధించామన్నారు. గత ఎన్నికల్లో వాగ్ధానం చేసి అధికారంలోకి వచ్చిన సిఐటియు యూనియన్ చేసిన వాగ్ధానాలు మరిచి యాజమాన్యానికి తొత్తుగా మారి కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ యూనియన్ నాయకులు పులుగం శ్రీనివాస్, ఎస్.కె. నజీర్, ఏ.నాగభూషణం, కె.పరశురాం, బి.రాములు, వి.యాదగిరి, డి.కిష్టయ్య, కె.కనకయ్య, ఎం.దేవయ్య, యు.మల్లయ్య, బి.శివకుమార్, విజయ్‌కుమార్, ఇమామొద్దీన్, భాస్కర్, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

### విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నతస్థానాలకు చేరుకోవాలి : మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** విద్యార్థులు పట్టుదలతో చదవి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల రాజనర్సు అన్నారు. సిద్దిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం యూనిఫామ్స్‌ను పంపిణీ చేశార. అనంతరం ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు విద్యారంగానికి పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితం యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు మధ్యాహ్న భోజనం పేరిట పౌష్టికాహారం అందిస్తుందన్నారు. అనంతరం చైర్మన్ పాఠశాల చుట్టూ పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు పయ్యావుల ఎల్లం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం
#### టిపిసిసి డెలిగేట్ సభ్యుడు జశ్వంత్‌రెడ్డి

**కొండపాక, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు సంఘీభావంగా టిపిసిసి డెలిగేట్ సభ్యులు మాదాడి జశ్వంతరెడ్డి అధ్వర్యంలో కాళ్లకల్ నుంచి చేపట్టిన పాదయాత్ర అరు రోజుల పాటు సాగిన యాత్ర బుధవారం కొండపాక మండల కేంద్రంలో ముగిసింది. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మాదాడి జశ్వంత్‌రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించి గ్రామంలో పార్టీ శ్రేణులు, మహిళలు, యువకులు నినాదాలు చేస్తూ పాదయాత్రగా బయలు దేరారు. ఈ సందర్భంగా జశ్వంత్‌రెడ్డి మాట్లాడుతూ కొండపాక మండలంలో జోడో కాంగ్రెస్ పాదయాత్రకు ప్రజల మద్దతు పెరిగిందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లింగరావు, ఉప సర్పంచ్ కొమురయ్య, పార్టీ నాయకులు విజయ్‌కుమార్, బాలకృష్ణరెడ్డి, పంజాల రవిగౌడ్, నాగరాజు, రవీందర్,అజ్జార్, కృష్ణరెడ్డి, దేవేందర్, మామిడాల శ్రీను, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



కొండపాకలో చేపట్టిన పాదయాత్ర దృశ్యం

# స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందాలి

#### మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త :** మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో దేశ్‌పాండే ఫౌండేషన్ కాకతీయ సాండ్ బాక్స్ సహకారంతో మహిళలకు 30 రోజుల కుట్టుమిషన్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శిక్షణ పొందిర మహిళలు స్వయం ఉపాధి చేసుకుంటూ కుటుంబాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు రమేష్, భాస్కర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**మురుగు కాలువ పనులకు భూమిపూజ...**

హుస్నాబాద్ పట్టణంలోని 14వ వార్డులో బుధవారం టియుఎఫ్ఐడిసి ద్వార మంజూరైన రూ. 20 లక్షల నిధులతో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న సైడ్ డ్రయిన్‌తో పాటు మురుగు కాలువల నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ నాణ్యతతో పనులుచేసి త్వరగా వాడుకలోకి తీసుకు రావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ భూక్య సరోజన,బొజ్జ హరీష్,మాజీ ఎంపిపి ఆకుల వెంకట్,కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న



నాచారం హల్దీవాగులో చేప పిల్లలను వదులుతున్న దృశ్యం

### మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**వర్గల్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):** మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. వర్గల్ మండలంలోని గంగపుత్రులకు ప్రభుత్వం 6 లక్షల చేపపిల్లలను అందించగా బుధవారం 2 లక్షల చేపపిల్లలను నాచారం హల్దీవాగులో వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని కులాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఏ కులానికి సహాయ సహకారాలు అందించలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుల వృత్తికి ప్రాధాన్యత ఇస్తూ సిఎం కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేషంగౌడ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పూదరి యాదగిరిగౌడ్, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఆంజనేయులు, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు శీలం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**మర్కుక్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన కటకం ఎల్లవ్వ, కర్కపట్ల గ్రామానికి చెందిన చింతకాయల ఆంజనేయులు ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్యముదిరాజ్ మృతుల కుటుంబాలను బుధవారం పరామర్శించి మృతుడు ఆంజనేయులు కుటుంబానికి రూ.5వేలు, ఎల్లవ్వ కుటుంబానికి రూ.3వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతో పాటు సర్పంచ్ నర్సింలు, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, టిఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఐలేనియాదవ్, నాయకులు నాగులు, జిల్లా యువజన విభాగం నాయకులు కర్ణాకర్, పాములపర్తి టిఆర్ఎస్ అధ్యక్షుడు మహేష్‌ముదిరాజ్, చెక్కల నర్సింలు, ప్రభాకర్, కొట్టాల మహేష్ తదితరులు ఉన్నారు.

### మృతురాలి కుటుంబానికి ఎంపిపి ఆర్థిక సహాయం

**మర్కుక్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన కటకం ఎల్లమ్మ అనారోగ్యం కారణంగా మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్ మృతురాలి కుటుంబాన్ని బుధవారం పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయనతోపాటు వార్డు సభ్యులు ప్రభాకర్, పిఎసిఎస్ డైరెక్టర్ తలకొక్కుల రాములు, నాయకులు ఏడెల్లి మల్లేశం, జుట్టు సుధాకర్, ఏడెల్లి దాసు, మేకల శ్రీనివాస్, మేర వెంకటేష్, వల్లకాటి వెంకటేషం, ఏడెల్లి బాల్‌నర్సు, తలకొక్కుల మల్లేశం, దొడ్డ చారి, శేఖర్, బాలస్వామి, నవీన్, మధు ఉన్నారు.

### విద్యార్థులకు దుస్తులు, నోటుబుక్స్, వర్క్‌షీట్స్ పంపిణీ

**మర్కుక్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సహాయం చేయడం అభినందనీయమని సర్పంచ్‌లు గడ్డం ప్రసాద్, అశోక్ అన్నారు. మండల పరిధిలోని యూసుఫ్‌ఖాన్‌పల్లి, చేబర్తి, గణేష్‌పల్లి, నర్సన్నపేట గ్రామాల్లోని నాలుగు ప్రాథమిక పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు కృషి ఫార్మా ప్రతినిధి అమరసింహ సహకారంతో బుధవారం స్థానిక సర్పంచ్‌లతో కలిసి స్కూల్ యూనిఫాం, నోటుబుక్స్, వర్క్‌షీట్స్, స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృషి ఫార్మా ప్రతినిధి అమరసింహ మాట్లాడుతూ మా కంపెనీ ద్వారా పేద విద్యార్థుల చదువు కోసం ఇలాంటి సహాయం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. నాలుగు పాఠశాలలకు సహకరించిన అమరసింహను శాలువాతో సత్కరించి ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని సర్పంచ్‌లు ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ధనలక్ష్మికృష్ణ, సర్పంచ్‌లు మాధవిరాజిరెడ్డి, మంజులశ్రీరామ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మినారాయణ, నర్సింలు, ఉపాధ్యాయులు రేణుక, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే
## కఠిన చర్యలు తప్పవు : సిఐ ఎర్రల కిరణ్

**హుస్నాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త :** హుస్నాబాద్ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలకు ఎవరు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఎర్రల కిరణ్ హెచ్చరించారు. బుధవారం సీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంరక్షణ కల్పించడంతో పాటు శాంతి భద్రతలకు కాపాడడమే ధ్యేయమన్నారు. శాంతి భద్రతల విషయంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీసులకు సహకరించాలన్నారు. అంతేకాకుండా సర్కిల్‌పరిధిలో జూదం ఆడటం, గుట్కా, మట్కా, అక్రమ ఇసుక రవాణా, అక్రమ రేషన్ బియ్యం రవాణాతో పాటు అనుమతులు లేకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేసే కార్యక్రమాలు ఎవరు నిర్వహించినా నేరుగా దగ్గరలోని పోలీస్‌స్టేషన్,లేదా సీఐ కార్యాలయంలో సంప్రదించాలని సంప్రదించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

### మృతుడి కుటుంబానికి విఆర్ఏల ఆర్థిక సహాయం

**వర్గల్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం వేలూరు గ్రామానికి చెందిన మొలుగు బాలయ్య అనారోగ్యంతో మృతిచెందగా మండల విఆర్ఏలు బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా విఆర్ఏలు మాట్లాడుతూ 80 రోజులుగా తాము నిరవధిక సమ్మె చేపట్టడం జరిగిందని తమతో పాటు బాలయ్య సమ్మెలో పాల్గొన్నాడని తెలిపారు. అతని కుటుంబ పోషణ భారం కావడంతో అప్పులు చేయగా తీవ్ర మనస్థాపానికి గురై అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పేర్కొన్నారు. బాలయ్యకు ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారని, వారి కుటుంబ పరిస్థితి దీనంగా ఉన్నట్లు పేర్కొన్నారు. బాలయ్య మృతిచెందడంతో తోటి విఆర్ఏలు అంతా కలిసి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విఆర్ఏల సమస్యలను తీర్చాలని వారు కోరారు.

## ఆరోగ్య తెలంగాణనే సిఎం కెసిఆర్ లక్ష్యం
#### మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడకంటి శ్రీనివాస్ గుప్తా

**రాయపోల్, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** ఆరోగ్య తెలంగాణనే సిఎం కేసిఆర్ లక్ష్యమని దౌల్తాబాద్ మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ పడకంటి శ్రీనివాస్ గుప్తా అన్నారు. రాయపోల్ మండల పరిధిలోని అరెపల్లి గ్రామానికి చెందిన కొమరి వీరయ్య ఆనారోగ్యంతో బాధపడుతున్నాడు. మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, పిడిశెట్టి నర్సింలు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి లక్ష రూపాయల ఎల్‌ఓసిని మంజూరు చేసారు. బుధవారం ఎంపీ ఆదేశాల మేరకు వారికి లక్ష రూపాయల ఎల్‌ఓసిని మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ అందజేసారు. కార్యక్రమంలో నాయకులు పిడిశెట్టి నర్సింలు,భాస్కర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌ఓసిని అందజేస్తున్న పడకంటి శ్రీనివాస్ గుప్తా

### బర్రె దొంగతనంపై కేసు నమోదు

**అక్కన్నపేట, అక్టోబరు 12, ప్రభాతవార్త :** మండలంలోని గొల్లకుంట గ్రామానికి చెందిన రైతు కాశబోయిన సమ్మయ్యకు చెందిన బర్రె విలువ రూ 40వేల విలువ చేసే బర్రెను గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి దొంగించారని బుధవారం రోజున అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్‌కు సమయ్య బందువు మల్లేశం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఫిర్యాదు స్వీకరించిన ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



ధర్నా నిర్వహిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకుల దృశ్యం

## తహసీల్దార్ కార్యాలయం ముందు ఎంఆర్‌పిఎస్ ధర్నా

### దళితబంధు లబ్దిదారుల ఎంపిక కలెక్టర్ చేయాలి

**కంది, అక్టోబరు 12, ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకంలో లబ్దిదారుల ఎంపిక జిల్లా కలెక్టర్ చేయాలని ఎఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన కందిలోని తహసీల్దార్ కార్యాలయం ముందు బుధవారం ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బి కుమార్, రాష్ట్రనాయకులు బోతె హన్మంత్, మండల అధ్యక్షులు సిహెచ్ దశరత్‌ల ఆధ్వర్యంలో కంది తహసీల్దార్ కార్యాలయం ముందు మహాదర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్బంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు మాట్లాడుతూ దళిత బంధు పథకంలో శాసన సభ్యులు ప్రమేయాన్ని తొలగించాలన్నారు. ప్రభుత్వ అధికారులచే లబ్దిదారుల ఎంపిక చేసేలా రాష్ట్ర ప్రభుత్వం మార్గ దర్శకాలను విడుదల చేయాలన్నారు. దళిత బంధు పథకంలో చోటుచేసుకున్న అవినీతిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంధు పథకం అమలుపై దళిత సంఘాలతో అధ్యాయనం చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో యం శ్రీనివాస, సిహెచ్ చింటు, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## కష్టాలను పంచుకుంటే తగ్గుతుంది

### -సఖీ ఇంచార్జి కలప్న,న్యాయవాది నీలిమ



విద్యార్థులకు సూచనలు చేస్తున్న సఖి ఇన్‌చార్జి కల్పన

**పటాన్‌చెరువు, అక్టోబరు 12, ప్రభాతవార్త:** తమకు అనుకోని కష్టాలు ఎదురైనప్పుడు కుటుంబ సభ్యులు, ఆప్తులు, అధ్యాపకులతో కష్టాలను పంచుకుంటే ఆ కష్టాలు కొంత వరకు దూరం అవుతాయని సఖి కేంద్రం ఇంచార్జి కల్పన, న్యాయవాది నీలిమలు అన్నారు. బుధవారం గీతమ్ యూనివర్సిటీలో గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్స్స్, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌లు సంయుక్తంగా నిర్వహించిన సైబర్ క్రైమ్స్-విద్యార్థులపై దాని ప్రభావం అనే అంశంపై వారు అతిథ్య ఉపన్యాసం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరానికి ఇంటర్నెట్ కనెక్షన్ లేదా కంప్యూటర్‌ను సాధనంగా ఉపయోగిస్తారని, సైబర్ క్రైమన్‌ను అరికట్టి ప్రజా ప్రయోజనాలను కాపాడటానికి ప్రభుత్వం అనేక చట్టాలను రూపొందించిందన్నారు. మైనర్లకు వాహనాలు నడపడం, మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా వాహనాలను తోలడం శిక్షార్హమనవేనన్నారు. సఖి ఏర్పాటు, దాని పనితీరు, పరిష్కరించిన కేసుల వివరాలను ఈ సందర్బంగా వారు విద్యార్థులకు వివరించారు. డాక్టర్ నరేష్ కుమార్ దిగుమర్తి, డాక్టర్ దివ్య కీర్తి గుప్తాలు సమన్వయం చేశారు.

## ఇంటింటి ప్రచారం నిర్వహించిన మున్సిపల్ చైర్మన్



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న చైర్మన్ పాండురంగారెడ్డి

**అమీన్‌పూర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి నేతృత్వంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకుల బృందం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. టిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధిస్తే మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ది పథంలో ముందుకు సాగుతుందని ప్రజలకు వివరించారు.

## భద్రకాళి వీరభద్రస్వామి ఆలయంలో హుండీ చోరీ

### కేసు నమోదు చేసిన పోలీసులు



అటవీ ప్రాంతంలో పడేసిన హుండీ దృశ్యం

**సంగారెడ్డి, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం బొంతపల్లి భద్రకాళి వీరభద్ర స్వామి ఆలయంలో మంగళవారం రాత్రి దుండగులు హుండీ చోరీకి పాల్పడ్డారు. హుండీనీ అటవీ ప్రాంతంలో పడేసి దుండగులు పరారైయ్యారని ఈవో శశిధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు జాగిలాలలో దర్యాప్తు చేయగా ఆలయానికి కొద్ది దూరంలో అడవి ప్రాంతంలో హుండీలో ఉన్న నగదు దోచుకుని ఖాళీ హుండీని వదిలేసి వెళ్లారు. చోరీకి సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాలు రికార్డుయ్యాయి. సీసీ పుటేజ్ ఆధారంగా ఎస్ఐ విజయ్ కృష్ణ బృందం కుసును దర్యాప్తు చేస్తున్నారు.

### విత్తన బంతులపై విద్యార్థులకు అవగాహన

**సంగారెడ్డి, అక్టోబరు 12, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ వంతుగా పాటుపడాల్సిన అవసరం ఉందని పర్యావరణ ప్రేమికుడు జ్ఞానేశ్వర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముక్తాపైర్‌లో విద్యార్థులకు పర్యావరణంపై, విత్తన బంతులపై అవగాహన కల్పించారు. త్వరలనే విత్తన బంతులను పంపిణి చేస్తామన్నారు.

### ఫ్లిప్‌కార్ట్ బి2బి సభ్యులకు దివాళి షాపోత్సవ్

ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ తన బి2బి సభ్యుల కోసం అక్టోబర్ 6 నుంచి 24 మధ్య దివాళి షాపోత్సవ్‌ను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ ఆన్‌లైన్ చానెల్ 28 స్టోర్‌లలో సేల్ చేయనుంది. బి2బి సభ్యులకు మరింత ఆదా చేయడానికి లాభాలను పెంచడమే సంస్థ లక్ష్యంగా చేసుకుంది. దీవాళి షాపోత్సవ్ ఆఫర్‌లతో పాటు ప్రత్యేకమైన ప్రైజ్ స్కీమ్‌ను ఏర్పాటు చేస్తుంది.

# నామమాత్రంగా మండల సర్వసభ్య సమావేశం

**సంగారెడ్డి,అక్టోబర్ 12, ప్రభాతవార్త:** సంవత్సరం నుండి సమస్యలు పరిష్కరించడం అంటూ ప్రతిపక్ష ఎంపీటీసీ సభ్యులు పాలకపక్ష మహిళ సర్పంచ్‌లు లేవనెత్తినప్పటికీ పరిష్కరించడంలో పాలకులు, అధికారులు వైఫల్యం చేందారని, వివిధ శాఖల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుమ్మడిదల మండలం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సంభకు పీసీబీ, హార్టికల్చర్, గైర్హాజరైన వివిధ శాఖల అధికారులపై చర్యలు తీసుకునే విధంగా ఉన్నతాధికారులకు నివేధికలు పంపిచాలని ప్రజాప్రతినిధులు సభ్యులు డిమాండ్ చేశారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి కనీసం సమయపాలన పాటింని పలు శాఖల అధికారులకు ప్రజాప్రతి నిధులపై చర్యలు తీసుకునే విధంగా అధికార యంత్రాంగం పనిచేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్‌పై ఎంపీపీ సద్ది ప్రవీణ, జెడ్పిటీసీ కుమార్ గౌడ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా, పశుసంవర్ధకశాఖ, అధికారుల పనితీరు బాగోలేదని సబలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరిగేషన్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడాలని, వెంటనే మండలంలోని అన్ని గ్రామాల చెరువులు కుంటలను పరిశీలించి గుమ్మడిదలలోని ఎర్ర చెరువు, బొంతపల్లిలోని వీరన్న చెరువు ఇతర కుంటలు తెగిపోయే ప్రమాదం ఉందని వెంటనే వాటికి రక్షణ పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ సుజాత, వివిధ గ్రామాల ఎంపీటీసీలు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, బేగరి లక్ష్మి, ముద్దుల పార్వతమ్మ, చిదు పద్మకొండల్‌రెడ్డి, సర్పంచ్‌లు అభిషేట్టి రాజశేఖర్, చిమ్ముల దీపానరేందర్‌రెడ్డి, ఆంజనేయులు, హనుమంత్‌రెడ్డి, సుంచు రేణుక, బేకు నీలమ్మ, వివిధ శాఖల అధికారులు, విద్యుత్‌శాఖ ఏఈ రవీందర్, అటవీశాఖ అధికారి మంజిత్‌సింగ్, పంచాయతీరాజ్ ఏఈ మల్లేష్, మిషన్ భగీరథ ఏఈ సురేష్, అంగన్వాడీ సూపర్వైజనర్ కవిత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మధుకర్, మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాస్‌రావు, విద్యాధికారి రాంబాబు, ఇరిగేషన్ ఏఈ భూపుత్ర ఎక్సైజ్ అధికారులు శ్రీనివాస్, పశు వైద్యాధికారి డాక్టరన అరుణ పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి

# గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు పక్కాగా ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులకు ఆదేశాలు

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** జిల్లాలో ఈ నెల 16న జరగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ తెలిపారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లపై బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డి, ఆయా జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, చీఫ్ సూపరింటెం డెంట్‌లతో సమీక్ష నిర్వహించారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను ప్రశాంత వాతావరణంలో సాఫీగా నిర్వహించేలా పక్కాగా ఏర్పాట్లు చేసుకోవాలని చైర్మన్ సూచించారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి పాటించాల్సిన నిబంధనలు, కొత్తగా ప్రవేశపె ట్టిన నిబంధనల గురించి తెలియజేశారు. ప్రతి పరీక్ష గదిలోనూ తగిన సదుపా యాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ప్రిలిమ్స్ నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్లు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, అన్ని ఏర్పాట్లు సక్ర మంగా ఉన్నాయా, లేదా అన్నది ముందుగానే క్షేత్రస్థాయిలో సరిచూసుకోవాలన్నారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్‌తో పాటు ఒక ఐడిని, ఒరిజినల్ (ఆధార్/ పాన్‌కార్డు/ఓటర్‌ఐడి) ఎంప్లాయ్‌ఐడి/డ్రైవింగ్‌లైసెన్స్ /పాస్‌పోర్ట్) తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో చేపడుతున్న ఏర్పాట్ల గురించి కలెక్టర్ టీఎస్‌పీ ఎస్‌సీ చైర్మన్ దృష్టికి తెచ్చారు. ఉదయం 10:30 నుండి మధ్యాన్నం ఒంటి గంట వరకు కొనసాగే ప్రిలిమ్స్ పరీక్షకు జిల్లాలో 8654 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా 26 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సంగారెడ్డిలో 12, పటాన్‌చెరులో 7, రామచంద్రపురంలో 5, సదాశివపేటలో 2 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. టీఎస్‌పీఎస్‌సీ వెబ్ సైట్ ద్వారా హాల్ టికెట్‌లను డౌన్ లోడ్ చేసుకోవాలని అభ్యర్థులకు సూచించామన్నారు. అన్ని కేంద్రాలను ఇప్పటికే పరిశీలన చేశామని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ ఎలక్ట్రిసిటీ,ఫాన్స్, టాయిలెట్స్, తాగునీటి, తదితర సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. సంబంధింత శాఖల అధికారులు, పరీక్షా కేంద్రాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించి అన్ని జాగ్రత్తలు సూచించమని కలెక్టర్ వివరించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో ఎస్పీ రమణ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి రాధికారమణి తదితరులు పాల్గొన్నారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శరత్, జిల్లా ఎస్పీ రమణ కుమార్



తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీకారం

**పటాన్‌చెరువు, అక్టోబరు 12, ప్రభాతవార్త:** పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో జెకె ఫెన్నరు సంస్థ సహకారంతో నిర్మించనున్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తరగతి గదుల నిర్మాణానికి బుధవారం పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సదర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో పారిశ్రామికయాజమన్యాలు పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. పటాన్‌చెరువులో కేజి టు పీజి వరకు ప్రభుత్వ విద్యాసంస్థలు అందుబాటులోకి తెచ్చామని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పటాన్‌చెరువు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, అమీన్‌పూర్ ఎంపిపి అధ్యక్షులు దేవానంద, మార్కెట్ కమిటి డైరెక్టర్ అశోక్, ఎంఇఒ రాథోడ్, టిఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌చారి, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం



ఉప ఎన్నికల్లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరువు, అక్టోబరు 12, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా మునుగోడు శాసన సభ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి విజంయ ఖాయమని పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి జ్యోషం చెప్పారు. మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 1, 13వ వార్డులలో ప్రచారానికి ఎమ్మెల్యేకు బాధ్యతలు అప్పగించిన విషయం పాఠకులకు విధితమే. ఇందులో భాగంగా బుధవారం ఎమ్మెల్యే వార్డులలోని ఇంటింటికి తిరిగాడుతూ ఏం పోచమ్మ పెన్షన్ వస్తోందా, ఆ మల్లన్న రైతు బందు అందిందా అంటూ పలుకరిస్తూ ఇంట్లో వారితో మాటా మాట కలుపుతూ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి ఓటు వేసి అభివృద్ధికి సహకారం అందించాలని వినతి చేస్తున్నారు. వ్యక్తి గత స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని తాజా మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేసి బిజెపిలో చేరి ఎన్నికలు వచ్చేలా చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి నియోజకవర్గ ప్రజలు తమ అమూల్యమైన ఓట్లతో గుణపాఠం చెప్పాలని వినతి చేశారు.

## మునుగోడుకు ముగ్గురు ఎమ్మెల్యేలు

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

మునుగోడు ఉప ఎన్నిక ప్రచారానికి జిల్లా నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగించారు.సిఎం కెసిఆర్,వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లినట్లు జిల్లా పార్టీ అధ్యక్షుడు,వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ తెలిపారు.తనతో పాటు తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి,కొడంగల్ ఎమ్మెల్యే పట్నం మహేందర్ రెడ్డి,కూడా ప్రచారంలో ఉన్నట్లు చెప్పారు.చౌటుప్పల్‌లో ఇప్పటికే డాక్టర్ ఆనంద్ బృందం విస్తృత ప్రచారం నిర్వహించారు.తాండూరు ఎమ్మెల్యే రోహిత్ ,ఆయన బృందం క్యాంప్ అక్కడే వేశారు.ముఖ్యనేతలు మునుగోడు నియోజవర్గంలోని రెండు గ్రామాల్లో మకాం వేసి ప్రచారం చేస్తున్నారు.పరిగి నియోజకవర్గం నుంచి డిసిసిబి చైర్మన్ బి.మనోహర్ రెడ్డి,మునుగోడు ప్రచారంలో ఉన్నారు.ఉమ్మడి నల్లగోండ జిల్లా పిఎసిఎస్ చైర్మన్లతో సమావేశం నిర్వహించారు.ఇబ్రహీంపట్నంలో మనోహర్‌కు చెందిన బుయ్యన్ని కాన్వెన్షన్‌లో సొసైటి చైర్మన్ల సమావేశాలు నిర్వ హించి తగిన సూచనలు ఇస్తున్నారు.

### ఒక సిసి కెమెరా వందమందితో సమానం : మంత్రి

**నాగారం అక్టోబర్12,ప్రభాతవార్త :**

ఒక సిసి కెమెరావంద మందితో సమానమని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నా రు. బుధవారం రాంపల్లి,అహ్మద్‌గూడ,బండ్లగూడ గ్రామాల పరిధిలో 166 సిసి టివి కెమెరాలను మంత్రి మల్లారెడ్డి మహేష్ మురళీధర్ చేతులు మీదుగా ప్రారంభించారు.

## బిటీరోడ్డు నిర్మించాలని పాదయాత్ర

**తలకొండపల్లి అక్టోబర్12,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని వీరన్నపల్లి గ్రామానికి బిటి రోడ్డు నిర్మించాలని కోరుతూ బుధవారం గ్రామస్తులు సర్పంచ్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లా డుతూ...తలకొండపల్లి మండల ఆ గ్రామానికి సుమారు 15 కిలోమీటర్ల దూరం ఉందని వీరన్నపల్లి నుంచి గట్టుఇప్పలపల్లికి నాలుగు కిలోమీటర్ల దూరం బిటి రోడ్డు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని మండలంలోని అన్ని గ్రామాలకు బిటి రోడ్డు ఉన్నప్పటికి వీరన్న పల్లి గ్రామం నుంచి గట్టుఇప్పలపల్లి గ్రామానికి బిటి రోడ్డు లేకపోవడంతో అనేక గుంతల మయం నెలకొందని వారు అన్నారు.ప్రతినిత్యం గట్టుఇప్పలపల్లి గ్రామానికి వస్తున్నామ ని బిటి రోడ్డు లేకపోవడంతో గుంతల మయం రోడ్డుతో ద్విచక్ర వాహనాలు సైతం రాలేని పరిస్థితి నెలకొందన్నారు.వెంటనే అధికా రులు స్పందించి మా గ్రామానికి బిటి రోడ్డు పూర్తి చేయాలని వారు ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం మండల ఎంపిడివో రాఘవులకు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగమణి,గోవర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజయ్య గుప్తా,మోహన్ రెడ్డి,అజీమ్,సిపిఎం నాయ కులు దుబ్బ చెన్నయ్య,కుర్మయ్య,తదితరులు ఉన్నారు.

## ఆర్ కృష్ణయ్యకు విఆర్ఎలు వినతిపత్రం అందజేత

**బొంరాస్‌పేట్,అక్టోబర్12,ప్రభాతవార్త ః**

రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య బుధవారం నాడు దుద్యాల్ మండలం లగచర్ల గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యా ర్థి విభాగం కార్యనిర్వాహక అధ్యక్షులు శివకుమార్ తల్లి మృతిచెంద డంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చేప్పారు. మండ లానికి చెందిన విఆర్ఎలు తమ సమస్యలపై ఆర్ కృష్ణయ్యకు వినతిపత్రం అందించారు.విఆర్ఎలు గత 80రోజులుగా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్న ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్క రించేందు కృషి చేయాలని అయనను కోరడం జరిగిందని అన్నా రు.ఈ కార్యక్రమంలో జిల్లా విఆర్ఎ సంఘం కోచైర్మన్ గోపాల్, మోహన్,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా : ఎమ్మెల్యే పట్నం

**బొంరాస్‌పేట్,అక్టోబర్12,ప్రభాతవార్త ః**

వేరువేరు ఘటనలలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పరామర్శించారు.బొంరాస్‌పేట్ మండల పరిధిలోని వడిచర్ల గ్రామం ఏనిమీదితాండ సర్పంచ్ బడ్డి బాయి భర్త భీమ్లానాయక్ మృతిచెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్ళి పరామర్శించిన అనంతరం అక్కడి నుండి ఎక్కచెరువుతాండ సర్పంచ్ కమ్లీబాయి తల్లి,తాలుక అధికారప్రతి నిధి టీటీ రాములునాయక్ సోదరి సోమ్లీబాయి మృతిచెం దిన విషయం తెలుకున్న ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్ళి పరామ ర్శించారు.అనంతరం దుద్యాల్ మండల పరిధిలోని లగచర్ల గ్రామానికి బిఆర్ఎస్ కార్యకర్త వెంకట్‌రాములు రోడ్డుప్రమాదంలో గాయపడినందున అయన ఇంటికి వెళ్ళి పరామర్శించారు.పార్టీ కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చిన తనకు ఒక్క ఫోన్ చేయం డి,ప్రతికార్యకర్తకు అండగా నేనుంటాను అని అయన హామీ ఇచ్చారు. నాయకులు నరేష్‌గౌడ్,మహేష్,వడిచర్ల ఉపసర్పంచ్ కృష్ణ, దేశ్యానాయక్ ఉన్నారు.

## అక్రమ డిప్యూటేషన్‌ను రద్దు చేయాలి

**కొడంగల్ రూరల్, అక్టోబరు, 12 (ప్రభాతవార్త)ః**

కొడంగల్ మండల పరిధిలోని ధర్మాపూర్ పాఠశాలలో విధులు నిర్వహిస్తు అక్రమ డిప్యూటేషన్‌పై ఇతర మండలానికి వెళ్లిన ఉపా ధ్యాయురాలు అనిత డిప్యూటేషన్‌ను రద్దు చేయాలని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. బుధవారం కొడంగల్ ఎంఈవో రాంరెడ్డికి వినతి పత్రం అందించి వారు విలేకరులతో మాట్లాడారు. ధర్మాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (యంపీపీఎస్)లో జనవరి 7, 2022 నుంచి విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురా లు రాష్ట్ర విద్యాశాఖ అధికారుల అసంబద్ధత ఆదేశాలతో సెప్టెంబ రు 14, 2022 నుంచి ఇతర మండలానికి డిప్యూటేషన్‌పై వెళ్లిం దని తెలిపారు. దీంతో ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు చదువుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నా రు. ఇప్పటికైనా విద్యాశాఖ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఉపాధ్యాయురాలి డిప్యూటేషన్‌ను రద్దు చేసి విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని, లేదా పాఠశాలకు నూతన రెగ్యులర్ ఉపాధ్యా యుడిని నియమించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఏకంబ్రా, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు యం.నరేశ్, రాములు, కె.జములప్ప, యం.శ్యామ్, బి.ఆశప్ప, బి.నర్సిములు, జీ.నర్సిములు, అంజిలప్ప, కాశప్ప, జె.సాయ ప్ప, సాబప్ప, నర్సిములు పాల్గొన్నారు.

### టాప్ ఇండియన్ సెలబ్రిటీ చెఫ్‌లపై గెలుపొందిన యూరోపియన్ ఆలివ్‌లు

హెచ్‌టీ అన్‌వైండ్ ఫెస్టివల్‌లో టాప్ ఇడియన్ సెలబ్రిటీ చెఫ్‌లపై యూరోపిన్ ఆలివ్‌లు గెలుపొందాయి. అత్యంత ప్రసిద్ధ భారతీయ చెఫ్‌లు అండ్ సెటబ్రిటీల్లో యూరోపియన్ ఆలివ్‌లు గొప్ప విలువలను చూపడానికి దేశంలోని మొదటి గ్యాస్ట్రోనమిక్ అండ్ మ్యూజికల్ సమావేశంలో ఇంటరాసీలునా ఉంది. ఆలివ్ కెక్కలేనన్ని భారతీయ చిరుతిళ్లు, అన్నం అండ్‌కూరగాయల్లో ఎల్లప్పుడు కూరలు లేదా మాసాలాలతో శ్రావ్యంగా అండ్ మెరుగుపరిచే పదార్థంగా పాల్గొంటుంది. ఫెయిర్‌లోనిచర్య యూరోప్ ఎట్‌యువర్ టేబుల్‌విత్ ఆలివ్ ఫ్రమ్‌స్పయిన్ ప్రచారంలో భాగం.

## కార్మికుల బకాయిలు చెల్లించాలి

### ఏఐటియుసి నాయకులు ఎంఏ ఖాజా

**కంది, అక్టోబరు 12, ప్రభాతవార్త:** గ్రామ పంచాయితీ కార్మికులకు అందాల్సిన 3 నెలల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని ఏఐటియుసి నాయకులు ఎంఏ ఖాజా డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం సూపరిండెండ్ వేణుగోపాల్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్బంగా ఎంఏ ఖాజా మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాల పంచియితీ కార్మికులకు ప్రతి నెల కాస్మోటిక్ వస్తువులు (సబ్బులు, కొబ్బరినూనె, బెల్లం) అందించాల్సి ఉన్నా అనేక పంచాయితీలలో వాటిని కార్మికులకు అందించడం లేదని వాపోయారు. కార్మికులు అందరికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడంతో పంచాయితీ కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని హెచ్చరించారు. కార్మికులకు సంవత్సరానికి రెండు జతల యూనిఫాంలు అందించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులకు గత మూడు మాసాలుగా వేతనాలు అందించడం లేదని, ఫలితంగా కార్మికులు, వారి కుటుంబాలు అర్థాకలతితో అవస్థలు పడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. కార్మికులకు నెలకు 24వేల రూపాయల వేతనం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు నర్సింలు, శ్రీనివాస్, కిషన్, బాలరాజ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన టిఆర్ఎస్ నాయకులు

**కంది, అక్టోబరు 12, ప్రభాతవార్త:** మండలంలోని బ్యాతోల్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు బుధవారం సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి) సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైద్రాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్‌లో చేరిన టిఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యే జగ్గారెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. ప్రజా కంఠకంగా మారిన టిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ది చెప్పే రోజులు ఆసన్నమయ్యాయని ఎమ్మెల్యే జగ్గారెడ్డి పేర్కొన్నట్లు పార్టీలో చేరిన నాయకులు ఒక ప్రకటనలో వివరించారు.

## ఉపాధ్యాయులపై సర్పంచ్ ఆగ్రహం

### తీరుమార్చుకోవాలని సూచన



ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సర్పంచ్

**సంగారెడ్డి, అక్టోబరు 12, ప్రభాతవార్త:** విద్యా ప్రమాణాల మెరుగుకు పాటుపడాల్సిన ఉపాధ్యాయులు సమయసారణి పాటించకుంటే విద్యార్థుల భవిష్యత్తు ఏమి కావాలంటే గ్రామ సర్పంచ్ ఉపాధ్యాయులపై అక్షింతలు చల్లిన సంఘటన బుధవారం మండలంలోని ముక్తాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఇందుకుసంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... ముక్తాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు తమ ఇష్టారీతిగా విధులకు హాజరవుతుండటంతో విద్యార్థుల భవిష్యత్తు బూడిదలో పోసిన పన్నీరులా మారిపోయే అవకాశాలు ఉన్నాయని సర్పంచ్ జగదీశ్ ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనుంచైనా ఉపాధ్యాయులు విధులకు సక్రమంగా, సమయసారణి పాటిస్తూ హాజరు కావాలని, లేకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

## శివపార్వతులకు కౌన్సిలర్ పూజలు



శివపార్వతులకు పూజలు చేస్తున్న కౌన్సిలర్ చంద్రారెడ్డి దృశ్యం

**జిన్నారం, అక్టోబరు 12, ప్రభాతవార్త:** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బ్యోతినగర్ కాలనీలో మంగళవారం గౌరి పూర్ణమి పూజలను కౌన్సిలర్ వి చంద్రారెడ్డి నిర్వహించారు. కాలనీ వాసుల తో కలిసి శివపార్వతులను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శివపార్వ తులను వేడుకున్నట్లు చంద్రారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్మికనయకలు వి వరప్రసాద్‌రెడ్డి, సీతామహాలక్ష్మి, శేఖర్, వెంకటేశ్, సింహాచలం, జై శ్రీరామ్, సాయి పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనానికి 1 లక్ష రూపాయల విరాళం



లక్ష రూపాయలను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**జిన్నారం, అక్టోబరు 12, ప్రభాతవార్త:** మండలంలోని ఊట్ల గ్రామంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు 1 లక్ష రూపాయల విరాళాన్ని అందచేశారు. బుధవారం భవన నిర్మాణ ప్రాంతానికి చేరుకున్న కాంగ్రెస్ నాయకులు తమ వంతుగా అంబేద్కర్ సంఘం సభ్యులకు లక్ష రూపాయల సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు రవీందర్‌గౌడ్, వైస్ ఎంపిపి అధ్యక్షులు గంగ రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ రవి, నాయకులు మహేందర్, సాయిలు, పూజారి క్రిష్ణ, వడ్ల శ్రీను, నర్సింగ్‌రావు, గంగురాజు, భాస్కర్, అంబేద్కర్ యూత్ సభ్యులు మీసాలకృష్ణ, బిక్షపతి, గణేశ్ నడిమింటి, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏల నిరసనకు సిఐటీయూ నాయకుల మద్దతు

**బొంరాస్‌పేట్,అక్టోబర్12,ప్రభాతవార్త ః**

తెలంగాణ రాష్ట్రంలో విఆర్ఏలు తమ సయస్యలను పరిష్కరించాలని 80 రోజుల నుండి ధర్నా చేస్తున్నవారిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సిఐటీయూ నాయకులు బుస్స చంద్రయ్య అన్నారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ బొంరాస్‌పేట్ మండల తహసీల్ధార్ కార్యలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న విఆర్ఎలకు తమ పూర్తిమద్దతు ఉంటుందని అన్నారు. విఆర్ఏ సంఘం నాయకులు వెంకట్‌రాములు, మోహన్, రాములు,రాజ్‌కుమార్, కిష్టప్ప, రాఘు, భీములు,భాగ్యమ్మ పాల్గొన్నారు.

### ఇన్‌డ్రైవ్ అంతర్జాతీయ సేవ రీబ్రాండింగ్

ఇన్‌డ్రైవ్ 2012లో యూకుత్స్కోలో టాక్సీ అసమాన ధరలకు ప్రజల ప్రతిస్పం దనగా ప్రారంభమైంది. ఇన్‌డ్రైవ్ ప్రపంచవ్యాప్తంగా ఈ మిలియన్లకు పైగా రోజువారీ వినియోగదారు లావాదేవిలతో ఒక సేవగా మారింది. ఈ యాప్‌ఐదు ఖండాల్లోని 47 దేశాలలోని 707 నగరాల్లో అందుబాటులో ఉంది. ప్లేమార్కెట్, యూప్‌స్టో ర్‌లో నెల వారీ ఇన్‌స్టాల్‌లపరంగా రైడ్‌హెయిలింగ్ సేవల్లో మొత్తం 150 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్‌లతో ప్రపంచవ్యాప్తంగా రెండవ స్థానంలో ఉంది. ఇన్ డ్రైవర్ సంవత్సరాలుగా అభివృద్ధి చెందుతూ రైడ్ హెయి లింగ్‌ను దాటి పట్టణ సేవల మార్కెట్‌ప్లేస్‌గా మారింది.